క్లుప్తంగా

రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు



ఆలయం వద్ద భక్తులు

భద్రాచలం: భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవస్థానాన్ని సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వరరెడ్డి ప్రముఖ వ్యాపారవేత్తలు స్నేహ చికెన్ రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, నరసింహ రెడ్డి, నారాయణ మూర్తి, దేవేందర్ రెడ్డి, రాధా చరణ్ రెడ్డి తదితరులు ఆలయానికి వచ్చారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం అంతరాలయంలో మూలమూర్తులను దర్శించుకున్నారు. ఉపాలయాలలో ప్రత్యేక పూజలు చేయగా, అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు నిరసనలు

దమ్మపేట: కేంద్ర ప్రభుత్వ తీసుకురానున్న రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 13న బ్లాక్ డేను నిర్వహించనున్నట్లు అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు అమర్లపూడి రాము తెలిపారు. సోమవారం దమ్మపేట సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంయుక్త కిసాన్ మోర్చా మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సుంకిపాక ధర్మ, మోరంపూడి శ్రీనివాసరావు, దుర్గమ్మ, వీరబాబు, రఘు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుండాల: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడి మేరకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి నరేష్, మాస్‌లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్, సీపీఐ సహాయ కార్యదర్శి గడ్డం శ్రీను, న్యూ డెమోక్రసీ నాయకులు వై.వెంకన్న, మానాల ఉపేందర్, ఈసం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, తెల్లం రాజు పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నిర్మూలనకు పోరాడుదాం

అశ్వారావుపేటరూరల్: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి నిర్మూలనకు పోరాటాలు చేసేందుకు ముందుకు రావాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ పాల్వంచ డివిజన్ నాయకుడు గోగినపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం పీవైఎల్ ఆధ్వర్యంలో అశ్వారావుపేటలోని పాత ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గంజాయి, మద్యం, డ్రగ్స్ సేవిస్తూ యువత తమ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాడిస లక్ష్మణ్‌రావు, కుంజా అర్జున్, వాసం బుచ్చిరాజు, తెల్లం సత్యం, సోడెం గంగరాజు పాల్గొన్నారు.

కాలవను బాగు చేయించాలి



సీతారాంపురం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న రైతుసంఘం నాయకులు

దుమ్ముగూడెం: తాలిపేరు ప్రధాన కాలువను బాగు చేసి చివరి భూములకు నీరందించాలని సీపీఎం, సీపీఐ నాయకులు యలమంచి వంశీకృష్ణ, బోల్లోజు వేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీతారాంపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామారావు పేట, మారేడుబాక, నరసాపురం, తూరుబాక ప్రాంతాలకు తాలిపేరు నీరు అందకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే తాలి పేరు ప్రధాన కాలువను రిపేరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మర్మం చంద్రయ్య, బొల్లి సత్యనారాయణ, సింహాద్రి రాజేష్,బర్ల నాగేశ్వరరావు, వర్స వీరస్వామి,వర్స చిన్నయ్య, డేగల రవి, సిద్ది ఏసుబాబు, సాగర్, మోతుకూరి పున్నారావు, జెట్టి వెంకట్రావు పాల్గొన్నారు.

సరిపడా యూరియా అందించాలి

చండ్రుగొండ: రైతులకు సరిపడా యూరియా అందించాలని సీపీఎం అనుబంధ రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల వ్యవసాయ శాఖాధికారి వినయ్‌కు వినతిపత్రం అందించారు. సేద్యం చేసిన పంటలకు సరిపడా యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సత్వరమే స్పందించాలని కోరారు. నాయకులు పెద్దిని వేణు, కాక వీరస్వామి, హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రాణసంకటం

- ప్రమాదకరంగా మారిన వంతెనలు
- వర్షాలు, లారీల ధాటికి రోడ్లు ధ్వంసం
- పట్టించుకోని అధికారులు



దేవరపల్లి వద్ద కృంగిన అప్రోచ్ వంతెన



తాలిపేరు వంతెనపై స్లాబుల మధ్య తొలగిపోయిన రబ్బర్‌షీట్లు

చర్ల: మండలంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదార్లలో పలు చోట్ల ఉన్న వంతెనలు ప్రమాదకరంగా మారాయి. అప్రోచ్ రోడ్లులు కుంగిపోయి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది.

దెబ్బతిన్న రోడ్లు, కృంగిన అప్రోచ్‌లు

మండలంలో రాళ్లగూడెం నుంచి సుబ్బంపేట వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రాష్ట్రీయ రహదారితో పాటు చర్ల–పూసుగుప్ప, తాలిపేరు ప్రాజెక్టు–చెన్నాపురం, ఆర్ కొత్తగూడెం–కుర్నపల్లి, సీతానగరం–ఎర్రబోరు, తేగడ–గొమ్ముగూడెం, సత్యనారాయణపురం–పెద్దిపల్లి, కలివేరు–లింగాల తదితర ఆర్‌అండ్‌బీ రహదారులు పూర్తిగా దెబ్బతిన డంతో పాటు వంతెనలు, అప్రోచ్ రోడ్‌లు కృంగిపోయాయి. వెంకటాపురం–భద్రాచలం ప్రధాన ఆర్ అండ్‌బీ రహదారి భారీగా కురిసిన వర్షాలకు తోడు.. అధిక సంఖ్యలో, ఓవర్ లోడ్‌లతో తిరుగుతున్న ఇసుక లారీలే ఇందుకు ప్రధాన కారణంగా స్పష్టమవుతోంది. మిగిలిన రహదార్లలో దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడం, అదే విధంగా ఈ రహదార్లకు ఏళ్ల తరబడిగా మరమ్మతులు చేయకపోవడంతో రహదార్లు దెబ్బతినడంతో పాటు వంతెనలకు పగుళ్లు ఏర్పడి, అక్కడక్కడా కృంగిపోతున్నాయి. మండలంలోని తేగడ వద్ద తాలిపేరు నదిపై ఉన్న హైలెవల్ వంతెనకు సైతం రెండు వైపులా అప్రోచ్ రోడ్డు కృంగింది. అదే విధంగా వంతెనపై స్లాంబు స్లాబుకు మధ్యలో ఉన్న రబ్బర్ షీట్లు దెబ్బ తినగా వాటి స్థానంలో మళ్లీ రబ్బర్ షీట్లనే ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటికి బదులు బీటీ (తారు కలిపిసన చిప్స్)ని వేయడంతో అది లేచిపోయి పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. వంతెనపై ప్రయాణించే వాహనాలు ఆ గంతల్లో పడి మరమ్మతులకు గురవుతుండగా.. భారీ వాహనాల దాటికి వంతెనపై ఏర్పడిన గుంతలు మరింతగా పెరిగిపోతున్నాయి.

తక్షణ చర్యలే పరిష్కారం

రోడ్లు, వంతెనలపై తక్షణమే మరమ్మతులు చేపడితే ఆయా ప్రాంతాల్లోని వాహనదారుల ఇబ్బందులు తొలగుతాయి. తాలిపేరు నదిపై ఉన్న హైలెవల్ వంతెనపై గుంతల స్థానంలో మళ్లీ రబ్బర్ షీట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇకనైనా గ్రామాల్లో కుంగిన అప్రోచ్‌లతో ఇబ్బందులు పడకుండా ఉండాలంటే అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి ఉంది. కృంగిన వంతెనలతో పాటు దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇకనైనా స్పందించాలి..



తాలిపేరు వంతెనపై ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వంతెనకు ఉన్న అప్రోజ్ రోడ్డు రెండు వైపులా కృంగిపోయింది. ద్విచక్రవాహనాలు, ఆటోలు, టాటా మ్యాజిక్‌లు వంటివి వంతెన ఎక్కే సందర్భంలో షాకబ్స్, కమాన్‌కట్టలు వంటివి దెబ్బతింటున్నాయి. రెండేళ్లుగా వంతెనపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

– తడికల బుల్లబ్బాయి, చర్ల

ప్రమాదాలను నియంత్రించాలి



రహదార్లపై ఉన్న వంతెనలు కృంగడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల తిరుగుతున్న ఇసుక లారీల వల్ల వంతెనలు మరింతగా కృంగడంతో పాటు అప్రోచ్ రోడ్లు దెబ్బతింటున్నాయి. ఈ దెబ్బతిన్న, కృంగిన అప్రోచ్ రోడ్ల ప్రాంతాల్లో ప్రయాణించే సందర్భంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలను నియంత్రించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– సిద్ధి రమేష్, చర్ల

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



బూర్గంపాడు: కార్యక్రమంలో మాట్లాడుతున్న బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

బూర్గంపాడు: తిరంగా యాత్రలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తిరంగా యాత్రలో భాగంగా సోమవారం సారపాకలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 15వ తేదీ వరకు ప్రతి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర చేపట్టాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, గుగులోత్ బాలునాయక్, చుక్కపల్లి బాలాజీ, కేసగాని శ్రీనివాసగౌడ్, వెలిశెట్టి రామారావు, మేకల రామారావు, కేసుపాక శ్రీనివాస్, బుద్ధ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమలో పార్టీ మండల నాయకులు నల్లమోతు రఘుపతిరావు, కుక్కడపు రామారావు, గుగులోతు రాంపండు, తేజావత్ బాబు, రసపుత్ర వందనం, రాయల చందర్‌రావు, అయోధ్య రామయ్య పాల్గొన్నారు.

ములకలపల్లి: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో సోమవారం ములకలపల్లిలో హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మాజీ అధికార ప్రతినిధి జైన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. పురవీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్‌నాయక్, పూనెం నవీన్ కుమార్, అత్యం మణికంఠ సాయి, వాంకుడోత్ వీరూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

‘రైతు బీమా’కు దరఖాస్తుల స్వీకరణ

గుండాల: రైతు వేదిక ఆవరణలో సోమవారం రైతుల నుంచి మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట రమణ రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని, పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సమర్పించాలని సూచించారు. వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

చీకట్లకు గ్రహణం వీడేదెన్నడో?

- వెలుగని సెంట్రల్ లైటింగ్..
- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు
- రాత్రి వేళ ఇబ్బంది పడుతున్న వాహనదారులు



అక్కడక్కడ మాత్రమే వెలుగుతున్న సెంట్రల్ లైటింగ్..

మణుగూరురూరల్: పట్టణ ప్రధాన రహదారి వెలుగులు విరజిమ్మాల్సి సెంట్రల్ లైటింగ్‌కు చీకట్ల గ్రహణం వీడడం లేదు. పట్టణ ప్రధాన రహదారి సురక్షా బస్టాండ్ నుంచి సాయినగర్ ప్రాంతంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వరకు.. అంబేడ్కర్ సెంటర్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పూర్తి స్థాయిలో వెలగడం లేదు.

నిర్వహణ గాలికి..

మణుగూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడింగ్, సైడ్ డ్రెయిన్ నిర్మాణాలకు సుమారు రూ.20కోట్ల నిధులను మంజూరు చేయించి పనులను పూర్తి చేయించారు. కాగా, గత ఏడాదిన్నర కాలంగా ఈ సెంట్రల్ లైటింగ్ నిర్వహణను గాలికొదిలేశారు. నాణ్యత లేని లైట్లను వినియోగించడం వల్ల కొన్ని మాత్రమే వెలుగుతున్నాయి. మిగతా వాటిని మరమ్మతులు చేయడం లేదా మార్చడంపై దృష్టి సారించిన వారు లేరు.

ప్రమాదాల బారిన ప్రయాణికులు

రాత్రి వేళల్లో సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతంగా మణుగూరు అభివృద్ధి చెందడంతో రాత్రి వేళల్లోనూ పలువురి రాకపోకలు సహజంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో ప్రయాణించేటప్పుడు ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళన చెందుతున్నారు. ఈ చీకట్లకు తోడు వాహనాలకు ఉన్న ఎల్ ఈడీ లైట్లతో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనబడక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

పట్టింపులేని అధికారులు

సెంట్రల్ లైటింగ్ విద్యుత్ కాంతులతో వెలుగులు విరాజిమ్మాల్సిన పట్టణ ప్రధాన రహదారి.. అంధకారం కమ్ముకుందంటూ సోషల్ మీడియాల్లో హల్‌చల్ చేసినా.. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. స్పందన కరువైంది. ఎవరైనా దీనిపై ఫిర్యాదు చేసినా సంబంధిత మున్సిపాలిటీ శాఖ అధికారులు ఏవేవో కారణాలు చెబుతూ దాటవేస్తున్నట్లు తెలుస్తోంది. అంతిమంగా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఈ పరిణామాలు అద్దం పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ఎమ్మెల్యే సెంట్రల్ లైటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి వెలగని లైట్లను మార్పు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలోని గిరిజన విద్యార్థులకు అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ద్వారా డిగ్రీ విద్య అందించనున్నట్లు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు రూ.500 ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్వేయర్ల చేరిక

దుమ్ముగూడెం: మండలానికి కేటాయించిన 22మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్ కుమార్‌కు జాయిన్ రిపోర్ట్ ఇచ్చారు. ఈ సర్వేయర్లు మండలంలో 40 రోజుల పాటు విధులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు కల్లూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం భూపతిరావు కాలనీలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ ఆధ్వర్యంలో మాల మృతువీరుల సంస్మరణ సభను సోమవారం నిర్వహించారు. ముందుగా మాల మృతువీరులైన పానంగి శేషయ్య, దేవతొట్టి నారాయణ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ.. పలు ఉద్యమాల్లో ప్రాణాలు అర్పించిన వీరులను స్మరిస్తూ ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కందుల పాపయ్య, రామకృష్ణ, రవికుమార్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



లబ్ధిదారుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేటరూరల్: సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లబ్ధిదారులకు అందజేశారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అశ్వారావుపేట మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.13లక్షల 15వేల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అలాగే, స్థానిక ఏరియా ఆస్పత్రిని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. అక్కడి సమస్యలపై ఆరా తీశారు. సీఎంఆర్‌ఎఫ్ పంపిణీ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, వేముల భారతి, సత్యనారాయణ, అప్పలరాజు పాల్గొన్నారు.

దమ్మపేట: స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గండుగులపల్లి, పట్వారిగూడెం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, అంకంపాలెంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు మాత్రలను అందజేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన కే.సుధీర్ ఆర్థిక సహకారంతో, పట్వారిగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను వితరణగా అందజేశారు. మందలపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాయిల నర్సీ తండ్రి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎంఈఓ కీసర లక్ష్మి, మెచ్చు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండలంలోని భట్టుపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులతో పాటు నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. అనంతరం భట్టుపల్లి జెడ్పీ పాఠశాలలో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు 09 సైకిళ్లను ఐటీసీ వారి ఆధ్వర్యంలో అందజేశారు. అలాగే భట్టుపల్లి గ్రామానికి చెందిన నరేందర్ ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతిచెందగా.. అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంఈఓ మంజుల, ఎంపీఓ మారుతీ యాదవ్, టీపీసీసీ సభ్యులు చందా సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నాయకులు ఎర్ర సురేష్ పాల్గొన్నారు.



ఐటీసీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం

కేసులు ఎత్తివేయాలి



దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

దమ్మపేట: మండలంలోని నాగుపల్లి పరిధిలోని భూదాన భూముల విషయంలో ఆదివాసీ, దళిత, నిరుపేదలపై ఫారెస్ట్ అధికారులు నమోదు చేసిన పీడీ యాక్ట్ కేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో భూదాన భూములను పేదలకు పంచాలని కోరుతూ.. దమ్మపేట గ్రామంలో ర్యాలీ, నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆవునూరి మధు మాట్లాడుతూ.. నాగుపల్లిలోని సర్వే నెంబరు 450లో ఉన్న 350 ఎకరాల భూదాన భూములను నిరుపేదలకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీతారామయ్య, ఉమర్, కుంజా కృష్ణ, పరకాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండ



సాంబయ్య కుమార్తెకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేస్తున్న మిత్రులు

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. తనతో చదువుకున్న మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003–04 బ్యాచ్ విద్యార్థులు అతని కుటుంబానికి అండగా నిలిచారు. తమ బ్యాచ్ వాట్సప్ గ్రూప్ ద్వారా ఆనాటి గురువులు కృష్ణయ్య, శాంత కుమారి, జ్యోతి.. మిత్రులు కలిసి రూ.35వేలు సేకరించారు. ఆ నగదుతో సాంబయ్య చిన్న కుమార్తె పేరు మీద రూ.30 వేలు ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సోమవారం దశదిన కర్మలకు హాజరై బాండ్‌ను సాంబయ్య కుమార్తెలకు అందజేశారు. దశదిన కర్మలకు క్వింటా బియ్యం అందజేశారు.

కుంగ్‌ఫూలో సత్తా చాటిన విద్యార్థులు



పతకాలను అందుకున్న విద్యార్థులు

మణుగూరురూరల్: న్యూ స్టార్ చైనీస్ కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమి, షాడోస్ కుంగ్‌ఫూ కరాటే అసోసియేషన్, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీం ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెంలో జరిగిన నాలుగవ నేషనల్ కుంగ్‌ఫూ అండ్ కరాటే చాపియన్‌షిప్–2025లో మణుగూరు షావోలిన్‌కుంగ్‌ఫూ అకాడమికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. కటా విభాగంలో ఈ రామాన్స్‌జై, సాజిత్‌పాషా బంగారు పతకాలను సొంతం చేసుకోగా.. ఎం.సిరిస్పందన, బి.చెర్విక, కె.శాన్వి, కె.వేదేష్‌లు వెండి పతాకాలను సాధించారు. స్పారింగ్ విభాగంలో ఎస్‌కె వహీద్, టి.నిత్యశ్రీ, యశస్వి ప్రియ, ఆర్.చేతన్‌లు బంగారు పతకాలను గెలుచుకోగా.. కె.హర్షిత్, టి.మోక్షిత్, ఆర్.హర్షిత్ నందు, కె.ఆశిష్‌లు వెండి పతకాలను సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, మాస్టర్ రఫిక్‌పాషాను పలువురు అభినందించారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ములకలపల్లి: జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న దృశ్యం



భద్రాచలంఅర్బన్: సుభాష్‌నగర్‌లోని ఎయిడెడ్ పాఠశాలలో మాత్రలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

ములకలపల్లి: మండలపరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లను పంపిణీ చేశారు. స్థానిక మంగపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా 7,200 మంది 19 ఏళ్లలోపు చిన్నారులకు వీటిని అందించారు. ఈసందర్భంగా ములకలపల్లి జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి సాయి కల్యాణ్, ప్రిన్సిపాల్ ఎస్.కల్పన మాట్లాడారు.

మణుగూరుటౌన్: జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. 19 ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. కార్యక్రమంలో వైద్యులు నిశాంత్‌రావు, హెచ్‌ఎం నాగశ్రీ, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ అద్దంకి నరేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, కూచిపూడిబాబు, గాండ్ల సురేశ్, రహీం, పాల్వంచ రాములు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్‌ఎస్ ఆశ్రమ పాఠశాల, ఎయిడెడ్ పాఠశాలతో పాటు ఇతర పాఠశాలలో ఉన్న చిన్నారులకు ఆశా కార్యకర్తలు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త విజయలక్ష్మి, ఏఎస్ఎం శంకరమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ దుర్గారాణి,తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం, పర్ణశాల, నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్ల అల్బెండోల్‌జోల్ టాబ్లెట్లను పిల్లలకు మింగించారు. డాక్టర్లు రుక్మాకర్‌రెడ్డి, రేణుకారెడ్డి, సుభాష్‌లు మాట్లాడుతూ.. మొత్తం మూడు పీహెచ్‌సీల పరిధిలో 9,689 మందికి గాను 9,124 మంది పిల్లలకు అల్బెండోజోల్ టాబ్లెట్లను వేసినట్లు తెలిపారు. ఎంఈఓ సున్నం సమయ్య,వైద్య సిబ్బంది వెంకట నరసమ్మ, అమ్మాజీ, నాగేశ్వరరావు, పార్వతి, సావిత్రి నర్సమ్మ, సారిక, భూలక్ష్మి, భూదేవి,సాగర్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి(చండ్రుగొండ): నులిపురుగుల నివారణ మందు ఆల్బెండజోల్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండలంలోని ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఎంఈఓ ఉండేటి ఆనంద్‌కుమార్, డాక్టర్ ప్రియాంక, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పర్సా వెంకటేశ్వర్లు, ఎస్‌కె.గఫార్ వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

కరకగూడెం: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రవితేజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ కృష్ణయ్య, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.